05ATP08_05ATP08.qxd 09-06-2023 AM 12:07 Page 1



# యూనియన్ బ్యాంక్ మేనేజర్ దురుసు ప్రవర్తన

తనకల్లు, జూన్ 8, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని కొక్కంటి క్రాస్ నందు యూనియన్ బ్యాంక్ మేనేజర్ దురుసు ప్రవర్తనపై అఖిలపక్షల పార్టీలు ధర్నా చేపట్టారు. ముఖ్యంగా మేనేజర్ ఖాతాధారులపైన దురుసుగా ప్రవర్తిస్తూ రైతులకు సకాలంలో రెన్యూవల్ చేయకుండా రేపు మాపు అంటూ దాటివేస్తున్నారు. ఇలాంటి మేనేజర్ మాకు వద్దు అన్ని ఖాతాధారులు, రైతులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా చేశారు. ఇప్పటికైనా సకాలంలో రెన్యూవల్ చేసి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా బ్యాంక్‌కు వచ్చిన ఖాతాధారులను గౌరవించాలని బ్యాంక్ సిబ్బందిని, మేనేజర్‌ను కోరడమైనది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కస్టమర్లు, రైతులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డిశేఖర్ రెడిడ, సోంపాలెం నాగభూషణం, ఉత్తన్న నాయక్, వేణుగోపాల్‌నాయుడు, రవి, వేణు, రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్వీనర్ తోపుపారేష, నరసింహులు,సిపియం, సిపిఐ నాయకులు రమణ, శివన్న, రెడ్డెప్ప, వెంకటరమణ, శ్రీనివాసులు, శీన, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో విద్యార్థి మృతి

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త
విద్యుత్‌ఘాతంతో విద్యార్థి ఐశ్వర్య (13) మృతి చెందిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌లో కరుణాకర్-గంగరత్నమ్మల కుమార్తె ఐశ్వర్య ఇంటి పైకప్పు లేక పోవడంతో వర్షం రాకుండా కవర్‌ను వేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.


ఐశ్వర్య ఫైల్ ఫోటో

విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐశ్వర్య లేపాక్షి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ మెరుగైన ప్రతిభ కనబరుస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు రోధించిన తీరు పలువురికి కంట తడిపెట్టి ంచాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికై చేంబర్ సంస్థ ప్రత్యేక సభకు ఆహ్వానం


మంత్రి బి.నాగేంద్ర, ఎమ్మెల్యే భరత్‌రెడ్డిలను కలిసి అభివృద్ధి సభకు ఆహ్వానిస్తున్న జిల్లా చేంబర్ అండ్ కామర్స్ సంస్థ సభ్యులు

బళ్లారి, జూన్08, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లా చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి బి.నాగేంద్ర, నూతన ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిలను జిల్లా అభివృద్ధికి సంబంధించి చర్చ జరిపేందుకు ఆహ్వానించినట్లు సంస్థ తెలిపింది. ఈమేరకు బళ్లారి జిల్లా చేంబర్స్ సంస్థ అధ్యక్షుడు సి.శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు యశ్వంతరాజ్‌నాగిరెడ్డిలు పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలిపారు. నూతన మంత్రి బి.నాగేంద్ర, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిలను కలిసి అభినందనలు తెలిపి నగరంలోని మౌలిక సౌలభ్యాలు, పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి చర్చ జరిపేందుకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంలో మాట్లాడిన యశ్వంతరాజ్‌నాగిరెడ్డి ఈ సభకు హాజరుకావాల్సిందిగా నూతన మంత్రి నాగేంద్ర, ఎమ్మెల్యే భరత్‌రెడ్డిలు అంగీకరించారని, అలాగే మహానగరపాలికె మేయర్, ఉపమేయర్‌లను చర్చకు ఆహ్వానించినట్లు, ఈ సభలో ప్రధానంగా బళ్లారి జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల స్థాపనకు సంబంధించి సెమినార్ నిర్వహణ, నగరంలోని రోడ్లు, తాగునీరు, పరిసర స్వచ్ఛత, పెట్టుబడుల సమీకరణ తదితర అంశాలపై, జిల్లా సర్వతో ముఖాభివృద్ధి నేపథ్యంలో సలహా, సూచనలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# కీచక ప్రిన్సిపాల్‌పై సమగ్ర విచారణకు ఏఐఎంఎస్ఎస్ డిమాండ్

బళ్లారి, జూన్08, ప్రభాతవార్త ;
స్థానిక అల్లం సుమంగళమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ప్రిన్సి పాల్‌పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అకిల భారతమహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్ఎస్) డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు కె.ఎం.ఈశ్వరి ఈ మేరకు పత్రికా ప్రకటనలో డిమాండ్ చేసిన ఆమె నగరంలోని ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థగా ఉన్న వీరశైవ విద్యావర్తక సం ఘం అల్లం సుమంగళమ్మ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శరణప్ప, అధ్యాపకురాలితో పాటు పలువురు


ఏఐఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కె.ఎం.ఈశ్వరి

విద్యార్థినీలపై కూడా లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిసిందని, దీనిపై సమగ్ర విచారణ పోలీసులు జరపాల్సి ఉన్న దని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థినీలకు తండ్రిగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ ఇటువంటి నీచమైన చర్యలకు దిగజరాడం విద్యార్థుల్లో భయాం దోళనలకు కారణమయ్యిందని, ఆరు నెలలుగా మహిళా లెక్చరర్‌పై సదరు ప్రిన్సిపాల్ ప్రవర్తిస్తున్న తీరు పట్ల పాలకమండలి దృష్టి సారించకపోవడం చూస్తే ఆయనకు పాలకమండలి వారు మద్దతునిస్తున్నట్లు తెలుస్తున్నదని చెప్పారు. చివరకు విసుగెత్తిన మహిళా అధ్యాపకురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. కీచక ప్రిన్సిపాల్ కళాశాల నుంచి తొలగించాలని, అలాగే వీరశైవ విద్యావర్తక సంఘం నుంచి కూడా తొలగించాలని ఈశ్వరి డిమాండ్ చేశారు.

# 11న ఆదర్శపాఠశాలలో ప్రవేశపరీక్ష

యల్లనూరు, జూన్ 8 ప్రభాతవార్త
మండలంలోని చిలమకూరు సమీపంలో వున్న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో చేరేందుకు ఈ నెల 11వతేదీ ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటపతి తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఈ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు తప్పక హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్‌కు చేరుకోవాలన్నారు. మరింత సమాచారం కొరకు స్థానిక ఆదర్శ పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం
## - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త
చేనేత కార్మికుల సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌ఆరోపించారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆకలి చావుల మధ్య చేనేత కార్మికులు జీవనాలు సాగిస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం వైఫల్యంచెందిందని ఆరోపించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్ చేనేత కారి ్మకులు పడుతున్న ఇబ్బందులను చూసి కూడా స్పందించకపోవడం దారుణం అన్నారు.



సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

చేనేత కార్మికుల జీవనం కష్టతరం కావడానికి రోజురోజుకు పెరుగుతున్న పవర్‌లూమ్స్ కారణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# అమడగూరు తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.వెంకటరెడ్డి



నూతన తహాశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రెవెన్యూ సిబ్బంది

అమడగూరు, జూన్ 8 ప్రభాతవార్త
అమడగూరు మండల తహాశీల్దార్‌గా కె.వెంకటరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రెడ్డిశేఖర్ ఒడిసి మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొత్తచెరువు నుండి అమడగూరు మండల తహాశీల్దార్‌గా కె.వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలియ చేశారు. నూతన తహాశీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు.

# ఉపాధి కూలికి గాయాలు


ఉపాధి కూలికి గాయాలైన దృశ్యం

యల్లనూరు, జూన్ 8 ప్రభాతవార్త
యల్లనూరు మండల కేం ద్రానికి చెందిన శనగల వరాలు అనే ఉపాధి కూలి గురువారం పనులు చేస్తుండగా చేతికి గాయాలయ్యాయి. ఉద యం ఉపాధి పనులు చేస్తున్న సమ యంలో గడారు చేతికి తగిలి చేయి వేలికి గాయమైంది. దీంతో ఆమెను చికిత్స కోసం తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు.

# శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు

యల్లనూరు, జూన్ 8 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదు రుగా నూతనంగా నిర్మిం చిన శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం శ్రీషిరిడిసాయి నాథునికి పంచా మృతా భిషేకాలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకా లు, అర్చనలు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు


శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# మిషన్ రాయసీమతో గ్రామాల అభివృద్ధి
## - టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు

యాడికి, జూన్ 8 ప్రభాతవార్త
కడప జిల్లా కేంద్రంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన మిషన్ రాయలసీమ వల్ల రాయలసీమ జిల్లాలన్నీ అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు పేర్కొన్నారు. అనంతపురంను ఆటోమొబైల్ హబ్‌గా, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా, కర్నూల్‌ను వ్యవసాయ పరికరాల తయారీ హబ్‌గా, అలాగే ఇండస్ట్రీయల్ కారిడార్ కేంద్ర బిందువుగా కడపను క్రీడల హబ్‌గా తయారు


రుద్రమనాయుడు

చేయడమే మిషన్ రాయలసీమ ముఖ్యఉద్దేశ్యమన్నారు. రాయలసీమలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలిచిన వైసిపి పార్టీ గత నాలుగు సంవత్సరాల్లో రాయలసీమకు చేసింది ఏమిలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మిషన్ రాయలసీమ అమలు పరిచి తీరుతామని, సీమ జిల్లాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు.

# అండర్‌డ్రైనేజి మరమ్మతుపనులను ప్రారంభించిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి


పనులు ప్రారంభిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 8 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని సిపిఐ కాలనీ సమీపంలో అండర్‌డ్రైనేజి ఎస్‌టిపి-1 మరమ్మతు పనులను గురువారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించా రు. ముందుగా ఆయన టెంకాయ కొట్టి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.

# వైసిపి నాయకుడు రమేష్‌రెడ్డికి మద్దతు తెలిపిన టిడిపి కౌన్సిలర్లు


నిరసన తెలుపుతున్న టిడిపి కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, జూన్ 8 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో కొన్ని రోజుల నుండి డ్రైనేజి సమస్యతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని బుధవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి చేపట్టిన ధర్నాకు గురువారం టిడిపి కౌన్సిలర్లు విజయ్‌కుమార్, మల్లికార్జున, తదితరులు మద్దతు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో తాడిపత్రి పట్టణం ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని ఇప్పుడు తాడిపత్రి పట్టణం ఈ ప్రభుత్వంలో పతనం స్థాయిలో వుందని ఎక్కడ చూసినా నీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుని మున్సిపల్ కమీషనర్‌ను ఏర్పాటు చేసి ప్రజల

# కేశఖండన కార్యక్రమానికి హాజరైన బండారు శ్రావణిశ్రీ


రైటప్ : టిడిపి : గిఫ్ట్ అందచేస్తున్న బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, జూన్ 8 ప్రభాతవార్త
మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాగేష్ సోదరుని కుమారుని కేశఖండన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ చిన్నారి శివమణిని ఆశీర్వదించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్‌రాజు, జయరామిరెడ్డి, నాగేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం మాజీ ఉపాధ్యక్షున్ని పరామర్శించిన హర్షవర్ధన్‌రెడ్డి


వెంకటనారాయణను పరామర్శిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 8 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణ బలిజ సంఘం మాజీ ఉపాధ్యక్షులు చింతామని వెంకటనారాయణను గురువారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. చింతామని వెంకటనారాయణ అనారోగ్యం కారణంగా శస్త్రచికిత్స (బైపాస్‌సర్జరీ) చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న హర్షవర్ధన్‌రెడ్డి ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# వృద్ధాశ్రమంలో వస్త్రదానం, అన్నదానం


వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


ఆసుపత్రిలో గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 8 ప్రభాతవార్త
ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మనవరాలు, సాయిప్రతాప్‌రెడ్డి, మౌనికరెడ్డిల కుమార్తె దక్ష అన్నప్రాసన సందర్భంగా రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలోని 30 మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిప్రతా ప్‌రెడ్డి, మౌనికరెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో :** మండలంలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భవతులకు అన్న దాన కార్య క్రమాన్ని నిర్వహించినట్లు వైద్యాధికారులు దేవరాజన్, అప్పయ్యలు తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మనవరాలు దక్ష అన్నప్రాసనను పురస్కరించుకుని ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది షబ్బీర్, సుమతి, శోభ, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యల్లనూరు ఎంపిడిఓగా వీర్రాజు

యల్లనూరు, జూన్ 8 ప్రభాతవార్త
యల్లనూరు మండల ఎంపిడిఓగా వీర్రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న కొండన్న పుట్టపర్తి జిల్లా నల్లమాడ ఎంపిడిఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నంద్యాల జిల్లా తుగ్గలి మండలం నుండి పదోన్నతిపై యల్లనూరు మండల ఎంపిడిఓగా వీర్రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆయన తెలియచేశారు.


నూతన ఎంపిడిఓ వీర్రాజు

# నేడు ఆదర్శపాఠశాలలో ప్రవేశపరీక్షపై అవగాహన

పుట్లూరు, జూన్ 8 ప్రభాతవార్త
2023-24 విద్యాసంవత్సరానికి గాను ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 11వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఆస్మాసయేదా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వతరగతి ప్రవేశానికి 110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారికి శుక్రవా రం ఆదర్శ పాఠశా లలో ప్రవేశపరీక్షపై అవగాహన కల్పిస్తామన్నారు. కావునా విద్యార్థినీ, విద్యా ర్థులు శుక్రవారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు.


ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఆస్మాసయేదా

# తాగునీటి సమస్య తలెత్తనివ్వం
## - సర్పంచు

యాడికి, జూన్ 8 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు పంచాయతీ పరిధిలోని రాయలచెరువు, రామరాజుపల్లి, కూర్మాజిపేట గ్రామాల్లో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, భవిష్యత్తులో కూడా తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు సర్పంచు తలారి అరుణ నాగేష్ అన్నారు. రాయలచెరువు గ్రామంలోని చందన గేటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర కాలనీల్లో తాగు నీటి సమస్య వుండడంతో గతంలో రైతులను ఒప్పించి ఆ కాలనీలకు తాగునీరు అందించామని, సహకరించిన రైతులకు పంచాయతీ కార్యవర్గం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. అయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఒకటి, దేవుని మాన్యంలో మరొకటి బోర్లు వేయించగా నీరు సమృ ద్ధిగా పడినట్లు సర్పంచు తెలిపారు. ఈ రెండు బోర్లు పూర్తిగా పంచాయతీ నిధులతో వేయించినట్లు భవిష్యత్తులో కూడా తాగునీటి సమస్య తలెత్తనివ్వకుండా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర ్పంచు తెలిపారు.


నూతన బోరు నుండి వస్తున్న నీరు

## పెళ్లికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

**బెలుగుప్ప, జూన్ 8 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండలపరిధిలో గుండ్లపల్లి గ్రామంలో మంజునాథ కళ్యాణ మండపంలో నక్కలపల్లి భాస్కర్‌రెడ్డి కుమారుడు బ్రహ్మానందరెడ్డి, నాగ పూజిత రెడ్డి వివాహానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి కుమారుడు భీమిరెడ్డి కూడా పెళ్లికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టన మండల పరిషత్ అధికారి



మండల పరిషత్ అధికారి జిఎస్.రామచంద్రను సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జూన్ 8 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయానికి మండల పరిషత్ అధికారి జిఎస్.రామచంద్ర పదవీ బాధ్యతలు చేపట్టారు. పంచాయితీ కార్యదర్శిలు పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బెలుగుప్ప మండలానికి అన్ని సౌకర్యాలను అందించి, ప్రజలకు అందుబాటులు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, మల్లేష్, బండి గోపాల్, జగదీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారుని సన్మానించిన జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి



తహాశీల్దారును సన్మానిస్తున్న జడ్పిటిసి భర్త మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి

**బెగులుప్ప, జూన్ 8 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో తహాశీల్దారు కార్యాలయంలో గురువారం నూతన తహాశీల్దారుగా హుస్సేన్ పీరాపదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పిటిసి భర్త మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో సత్కరించారు. మండలంలో ఉన్న రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు అందరికీ ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి వీరబొమ్మన్న, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను కలిసిన డీఏఓ యు.ఉమామహేశ్వరమ్మ

-వేరుశెనగ విత్తన పంపిణీ అంశాలను వివరించిన డీఏఓ



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త**

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను జిల్లా నూతన వ్యవసాయాధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఉదయం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన డీఏఓ మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేయగా ఆయన నూతన బాధ్యతలు చేపట్టినందుకు డీఏఓకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఏఓ మాజీ ఎమ్మెల్యేతో సమావేశమై ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 40శాతం రాయితీతో ఆర్బీకేల ద్వారా అందిస్తున్న వేరుశెనగ విత్తన పంపిణీ తదితర అంశాలను వివరించారు. రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డీఏఓకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు.

## దర్గాలో వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



హొన్నూరు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త**

బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరు గ్రామంలోని ప్రసిద్ధ హజరత్ శర్మస్త్ వలి దర్గాను గురువారం ఉదయం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా దర్గా మత పెద్దలు ఆయనకు షాలువాకప్పి సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిమాన్విత ప్రసిద్ధ దర్గాను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## నేడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం

**అమరాపురం,జూన్ 8,ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం నందు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు,జాతీయ ప్రధాన కార్యధర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇంచిర్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,మండల ప్రధాన రార్యదర్శి జయరామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి,మాజి జడ్పిటిసిలు,మాజి ఎంపీపీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,మండల కన్వీనర్లు, క్లస్టర్లు, మూనిట్ ఇంఛార్జ్‌లు,టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు,ఎన్టీర్ అభి మానులు అత్తధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.మడకశిర నియోజకవర్గంలో ఇంచార్జ్ గుంగుమల తాప్పేస్వామి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమాన్ని 5 మండల్లో వాస ృతంగా ఈ కార్యక్రమాన్ని తీసుకెల్లడంపై చర్చించడం జరుగుతుంది అన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కార్యదర్శి రమ



గ్రంథాలయ జిల్లా కార్యదర్శి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 8 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి రమ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుస్తకపఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందన్నారు. భాషపై పట్టు సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా శిబిరంలో విద్యార్థులు చిత్రీకరించిన చిత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, కార్యదర్శి రమలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజినేయులు, కాశీంపీరా, సల్మాన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండల రెండవ వైస్‌ఎంపిపిగా రాకెట్ల పుష్పావతి ఎన్నిక



నియామకపత్రం అందచేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జూన్ 8 ప్రభాతవార్త**

మండల కేంద్రలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురు వారం మండల రెండవ వైస్‌ఎంపిపిగా రాకెట్ల పుష్పావతిని ఎన్నుకున్నారు. అనంతరం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సప్రీనాబేగం, ఎంపిడిఓ శ్రీనివాసులు నియామకపత్రాన్ని అందచేసి ప్రమాణస్వీకారం చేయించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఉరవకొండ రూరల్ సిఐ బి.శేఖర్, ఎంపిపి కరణం పుష్పావతి, వైస్‌ఎంపిపి మోదుపల్లి సునీత, మండల కన్వీనర్ బసన్న, జెసిఎస్ కన్వీనర్ భరతరెడ్డి, గడేకల్లు మాజీ సర్పంచులు, వైసిపి నాయకులు కరణం భీమరెడ్డి, పంపావతి, ఉమాశంకర్, హంపయ్య, సురేష్, రాము, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

**విడపనకల్లు, జూన్ 8 ప్రభాతవార్త**



ట్రోఫీ అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పాల్తూరు గ్రామంలో గత నెల రోజులుగా శ్రీసుంకల పార్వతి దేవి నాగలింగేశ్వరస్వామి టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ పోటీలు పులివెందుల శివప్ప స్వామి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ క్రికెట్ టోర్న మెంట్‌లో గురువారం విజేతగా కూడేరు మండలం చోళసముద్రం నీవన్ లెవెల్స్ క్రీడాకారులు సొంతం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 65 జట్లు పాల్గొన్నాయి. గురువారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో చోళసముద్రం నవీన్‌లెవెల్స్, పాల్తూరు జూనియర్స్ జట్టు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో చోళసముద్రం నవీన్ లెవెల్స్ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పులివెందుల శివప్పస్వామి వారి మిత్రబృందం చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. మొదటి విజేత జట్టుకు 60 వేల రూపాయల నగదు, రెండవ విజేత జట్టుకు 30 వేలు, మూడవ విజేత జట్టుకు 15 వేల రూపాయలతో పాటు మెమొంటోలను అందచేశారు. ఈ సందర్భంగా శివప్పస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతకు దేహదారుడ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. గ్రామీణ యువతకు భవిష్యత్తులో కూడా మరెన్నో క్రీడా పోటీలను నిర్వహిస్తా మని తెలిపారు. పెద్దసంఖ్యలో క్రీడాకారులతో పాటు పోలీసు సిబ్బంది దేవరాజు, రామ్మోహన్, చంద్ర, మిత్రులు ప్రభాకర్, కుమారస్వామి, మేనేజ్‌మెంట్ నిర్వాహకులు మోటు పీరా, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి ఫౌండేషన్ ఆర్థిక సాయం

-ఫౌండేషన్ రూ.10వేలు, సీఐ బి.శేఖర్ రూ.5వేల సాయం అందజేత

**ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి మహర్షి ఫౌండేషన్ (ఏపీవీఈపీఏ) ఆర్థిక చేయూతనందించింది. ఏప్రిల్ 23వ తేదిన విడపనకల్లు మండలం కొట్టాలపల్లి గ్రామంవద్ద ఆటో బోల్తాపడి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బోయ తిమ్మప్ప కుటుంబానికి పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రూరల్ సీఐ బి.శేఖర్ చేతుల మీదుగా మహర్షి ఫౌండేషన్ ప్రతినిధులు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈక్రమంలోనే మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిపై స్పందించిన సీఐ బి.శేఖర్ వారికి వ్యక్తిగతంగా 5వేల రూపాయలు సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం మహర్షి ఫౌండేషన్‌తోపాటు సీఐకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## వ్యాపారి వద్ద రూ.7 లక్షల అపహరణ

**గుత్తి, జూన్ 8 ప్రభాతవార్త**

గుంటూరు నుండి అనంతపురం వెళుతున్న వ్యాపారి శ్రీనివాసరావు వద్ద 7 లక్షల రూపాయల నగదు అపహరణకు గురైంది. వ్యాపారం నిమిత్తం మిత్రునితో కలిసి బస్సు దిగుతుండగా పామిడి సమీపంలో నగదు వున్న సంచి మాయమైనట్లు గుర్తించాడు. దీంతో లలోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించాడు.



ఎన్‌క్యామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి అల్కేష్ కుమార్, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్, విసి ప్రొ.రవీందర్ యాదవ్

## దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు కృషి

### కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్

### ఒయులో ఎన్‌క్యామ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 8, ప్రభాతవార్త:** భారత దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకుకేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్ పేర్కొన్నారు. ఒ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆద్వర్యంలో ప్రతిష్టాత్మక నేషనల్ సెంటర్ ఫర్ ఆడిటివ్ మ్యానిఫ్యాక్చరింగ్ (ఎన్‌క్యామ్)నుసెంటర్‌ను గురువారం ప్రభుత్వ ఐటిఈ అండ్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ అల్కేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఆరోగ్యం సహా వాటి అనుబంధ రంగాల్లో మరింత వృద్ధికి మన వద్ద అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సహకారం,సమిష్టి కృషి ద్వారనే ఇది సాధ్యమవుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలను తీర్చడంతో పాటు వినూత్న స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ సంకలిత తయారీ( త్రీడీ ప్రింటింగ్) అంకితమైన అత్యాధునికి సాంకేతికతలకు ఇది మొదటి జాతీయ కేంద్రం అన్నారు. దేశంలో తయారీ రంగానేన్న ఇది మార్చివేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్‌క్యామ్ సీఈవో జస్‌ప్రీత్ సిద్దూ మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ ఆవిష్కరణలతో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి, తయారీ భవిష్యత్తును రూపొందించడానికి ఈ సెంటర్ ఎంతో తోడ్పడుతుందన్నారు. వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణులు, పరిశ్రమ భాగస్వాములు, పరిశోధకులను ఒకచోట చేర్చడం ద్వార సంకలిత తయారీ మరింత వేగంగా వృద్ధిని నమోదు చేయవచ్చన్నారు. ఈ కేంద్రం దేశ త్రీడి తయారీ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ఛీఫ్ ఇనివిస్టిగేషన్ ఆఫీసర్ రమాదేవి, డా. సందీప్ చటర్జీ, టెక్నికల్‌అండ్‌ఇండస్ట్రీ ఆఫీసర్ రాకేష్ కొప్పునూర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ఏం సాధించారని ఉత్సవాలు జరపుకుంటున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలు కూడా తెలంగాణలో పునరావృతం అవుతాయన్నారు. ధరణితో భూస్వాములు బాగుపడ్డా రన్నారు. పేద రైతులు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తొలగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చారన్నారు. పక్క రాష్ట్రాలలో మున్సిపల్ కౌన్సిలర్లు గెలువని పార్టీ జాతీయ పార్టీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ కార్యాల యాలకు డబ్బు ఎక్కడిదని, అది కేవలం ప్రజలదన్నారు. బడా కంపె నీలకు కట్టపెట్టిన స్థలాన్ని ప్రజలకు పంచి పెడతామని తెలిపారు. తొమ్మిది సంవ త్సరాల పాలనలో ఏంచేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం సాధిం చారని బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఓట్లు అడుగతారని నిలదీశారు. 100 రోజుల్లో పసుపుబోర్డు అని చెప్పి ఎంపి అరవింద్ ఎటూ పోయారని మహేష్ కుమార్ ప్రశ్నించారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వెంకటనారాయణరావు మృతి



పి.వెంకటనారాయణరావు (ఫైల్)

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, హైకోర్టు న్యాయవాది, గొప్ప సంఘసంస్కర్త పి.వెంకటనారాయణరావు (93) గురువారం ఉదయం హిమాయత్‌నగర్‌లోని స్వగృహంలో మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నారాయణరావు పెద్ద కుమారుడు, లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వరరావు. వెంకటనారాయణరావు విద్యార్థి దశలో స్వాతంత్ర్య ఉద్య మంలో పాల్గొన్నారు. కొన్ని రోజులపాటు జైలుశిక్ష అనుభవించారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా విశేషమైన సేవలు అందించారు.

## మండల సర్వేయర్‌గా మణికంఠ

**కంబదూరు,జూన్ 8,ప్రభాతవార్త**



మణికంఠ

కంబదూరు మండల సర్వేయర్‌గా గురువారం మణికంఠ బాధ్యతలు చేపట్టారు. ఈయన కణేకల్లు నుండి బదిలీపై ఇక్కడికి విచ్చేశారు.ఇక్కడ ఎనిచేస్తున్న మున్వర్ బాషా కుందిర్పి మండలానికి బదిలిపై వేళ్లారు.ఈ ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మణికంఠను పూల మాలలు వేసి,దుశ్శాలువలు కప్పి స్వాగతం పలికారు. గ్రామ సచివాలయ అసిస్టెంట్ సర్వేయర్లు. సర్వేయర్ మణికంఠ మాట్లాడుతూ మండల రైతులకు అనునిత్యం అందుబాటులో ఉండి వృత్తిపరంగా తన వంతు సేవలను అందిస్తానని అన్నారు.

## అనంతలో పురావస్తు శాఖ అధికారులు చూడని ప్రాచీన ప్రదేశం

- అండేపల్లి సమీపంలో ఉన్న కొండ రామప్ప కోండగా గుర్తింపు
- ఈ ప్రదేశం త్రేతా యుగానికి యెందినదని చరిత్రకారులు విశ్లేష
- శ్రీరాముడు యజ్ఞ యాగాలు చేసిన ఆనవాళ్ళు ఆ కొండ సమిపంలో ఉన్నాయని ప్రజల వినికిడి?
- ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోని రామప్ప కొండ - అధికారుల నిర్లంక్ష్యంతో కనుమరుగవుతున్న చరిత్ర







**కంబదూరు,జూన్ 8,ప్రభాతవార్త**

పురావస్తు శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎన్నో ప్రాచిన కట్టడాలు,చారిత్రక ప్రదేశాలు కాలగర్భంలో కలసిపోతూ, కనుమరుగవుతూ వస్తున్నాయి.మండల పరిధిలోని అండేపల్లి గ్రామ సమీపంలోని కొండను రామప్ప కొండగా చరిత్ర కారులు పిలుస్తుంటారు.కొన్ని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కొండపై ఉన్న శివలింగాన్ని రామలింగేశ్వర స్వామిగా భక్తులు కొలుస్తుంటారు.ఇంతటి చరిత్ర కలిగిన ప్రదేశం పురావస్తు శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోక కనుమరుగవుతుంది.ఇప్పటికి కూడా అండేపల్లి రామప్ప కొండను ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ జాబితాలో చేర్చకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.వందల ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ కొండలో అనేక చారిత్రక అధారాలు త్రేతా యుగానికి ఆధారాలుగా దర్శనమిస్తుంటాయి.త్రేతా యుగంలో శ్రీరాముడు ఈ కొండపై అడుగు పెట్టడంతోనే అండేపల్లి కొండకు రామప్ప కొండ అని పేరు వచ్చింది.రామలింగేశ్వర స్వామి దర్శించుకొనే భక్తులు,పర్యాటకులకు కొండపై ఉన్నఎతైన చెట్లు అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం పార్యాటకుల మనస్సును కట్టిపడేసేవిదంగా ఉంటుంది.సర్పాన్ని పోలిన రూపంలో కొండ ఆకారం ఉంటుంది.కొండపై ఉన్న గుహలను అప్పటి దేవ దేవతలు రాజుల యేక్క ఆచార సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు.ఆలయ సమీపంలో ఉన్న కోనేరును క్రి.శ 9వ శతాబ్ధం చోళ రాజుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తోంది.స్థలపురాణం ప్రకారం శ్రీరాయ చంద్రుడు రావణ సంహారం తరువాత బ్రహ్మత్య పాతకమును తొలగించుకోవడానికి ఆఖండ భారత పనిలో ఎన్నో ప్రదేశాల్లో కోటి లింగాను ప్రతిష్టింప చేసిన సమయంలో సీత,రామ,లక్ష్మణ,ఆంజనేయ సమేతంగా ఈ కొండపై లింగాన్ని ప్రతిష్టించారని ప్రసిద్ధి,లిగాన్ని ప్రతిష్టాపన చేసే సమయంలో యజ్ఞ,యాగాలు చేసిన ఆనవాళ్ళు కూడా కొండపై కనిపిస్తున్నాయి.ఎలాంటి ఆహార పదార్థలను కొండపై తీసుకెల్లిన ఒక కాకి కూడా కొండపై వాలకపోవడం విశేషం,ఈ మధ్య కాలంలోనే ఆండేపల్లి రామప్ప కొండపై ఆంజనేయ స్వామి పదాన్ని గుర్తించినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు ఆ ప్రాతంలో కమల గిరి పేరు మీద ఊరు ఉండేదని చరిత్ర ఆధారాలు తెలియపరుస్తున్నాయి.రాను రానూ యుద్దలు జరగం వల్ల అక్కడ గ్రామం లేకుండా పోయిందని గ్రామస్తులు,పేద్దలు చుబుతుంటారు.గతంలో ఉపాధి హామి పనులు చేసిన సమయంలో పురాతన అస్తిపంజరాలు బయటపడినట్లు ఉపాధి కూలీలు తెలియజేస్తున్నారు.పురావస్తు శాఖ ఆధికారులు ఆ ప్రదేశంలో అభించే ఆనవాళ్ళను సేకరించి పరిశోదనలు జరపాలని చరిత్రకారులు కోరుచున్నారు.సంబంధిత అధికారులు స్పందించి ఇంతటి చరిత్ర కలిగిన ఆండేపల్లి రామప్ప కొండ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

-పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన రోగులు -వీసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహణ



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు. చిత్రంలో నిర్వాహకులైన వీసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన ప్రతినిధులు

**ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా గల సాంఘిక సంక్షేమ వసతిగృహంలో వీసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రిచే గురువారం జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. వైద్య శిబిరానికి యుపీఎస్ సీఐ వి.హరినాథ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి గుండె నొప్పి/ఛాతి నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్న వందలాది మంది రోగులు తరలిరాగా మార్క్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మహేష్ బృందం వారికి బ్లడ్ షుగర్, బీపీ, ఇసీజీ, 2డి ఎకో పరీక్షలు చేశారు. దాదాపు 30 మంది వివిధ రకాల గుండె జబ్బులతో బాధపడుతున్నారని నిర్ధారించి వారికి పలు సూచనలు చేశారు. శిబిరం ప్రారంభం సందర్భంగా తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి వీకేసీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వాళ్ళు గోపాల్ ఆధ్వర్యంలో పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గుండె జబ్బులతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స పొందలేక సతమతమవుతున్న వారికి ఉచిత చికిత్సను అందజేయాలన్న సంకల్పంతోనే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వాళ్ళు గోపాల్, రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యదర్శి రాజు, రాయదుర్గం తాలుకా అధ్యక్షులు కె.సి.పవన్‌కుమార్, నాయకులు బలరాం, ఎన్నప్ప, మునిస్వామి, శ్రీరామ్, మహేష్, చిన్న, కేశవ, కుళ్లాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బదిలీ సన్మానం

- వారి సేవలు కొనియాడదగినవి - మండల ఉపాధ్యక్షులు



బదిలీ అయిన వారిని సన్మానించిన దృశ్యం

**అగళి, జూన్ 8 ప్రభావార్త**

అగళి మండలంలో విఆర్ఓలుగా పని చేసిన అగళి నరసింహమూర్తి, నర్సాంబుది నాగరాజు, మధూడి పంచాయితీలో పని చేసిన నరసింహమూర్తిలు బదిలీ అయ్యారు. చిలమత్తూరు, మడకశిర, పరిగి ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా అగళి తహాశీల్దారు కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ మాట్లాడుతూ.. ఏళ్లతరబడి పంచాయితీ ప్రజలకు విఆర్ఓలు మంచి సేవలు అందించారని, వారి సేవలను కొనియాడారు. అదే విధంగా తహాశీల్దారు జీలాని, డిప్యూటీ తహాశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్నలు కూడా విఆర్ఓల సేవలను కొనియాడటంతోపాటు పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఎక్కడ పని చేసినా ప్రజలకు సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు మూర్తి, నాగరాజు, మధూడి మూర్తి, దొడ్డేగౌడ, కుమారి, మంజుళ, లావణ్య, వరలక్ష్మి, సర్వేయర్లు కార్తిక్, రంగరాజు, విఆర్ఓ లావణ్య, నౌకర్లు మంజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**రొద్దం,జూన్ 8,ప్రభాతవార్త**

పెనుకొండ నియోజకవర్గం టీడీపీ విసు ృత స్థాయి సమావేశం భవిష్యత్తుకు గ్యారెంటీ చర్చా వేదిక నేడే (శుక్రవారం) ఉదయం 10 గంటలకు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గం ఇంచార్జ్ బికె పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ టీడీపీ కార్యలయంలో నిర్వహించబడును. కావున నియోజకవర్గంలోని రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఏత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.

## భవిష్యత్తు గ్యారంటీ చర్చ వేదికకు తరలిరండి

- నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల

**మడకశిర టౌన్, జూన్ 8 ప్రభాతవార్త**

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పట్టణంలోని యాదవ కళ్యాణ మంటపం ఆవరణంలో శుక్రవారం నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశంకు పార్టీ శ్రేణులు తరలి రావాలని నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహ్యానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ సంక్షేమం పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. భవిష్యత్ గ్యారంటీతోపాటు పాలక ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా సన్నద్ధం కావడానికి చేసుకొనే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు.

## అత్యవసర సమావేశానికి హాజరు కండి

**అగళి, జూన్ 8 ప్రభావార్త**

9వ తేది ఉదయం 10 గంటలకు మడకశిర యాదవ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, జిల్లా అధ్యక్షులు పార్థసారధి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ ప్రత్యేకంగా చేపట్టిన భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ సమావేశానికి మండలంలోని కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

## మండలానికి కొత్త పంచాయితీ కార్యదర్శిలు

**అగళి, జూన్ 8 ప్రభావార్త**

అగళి మండలం అటు పుట్టపర్తి జిల్లా కేంద్రానికి, ఉమ్మడి అనంతపురం కేంద్రానికి సుదూరంగా ఉండటం వల్ల ఇక్కడ ఉద్యోగులు పని చేయడానికి దూరమన్న నెపంతో ఆసక్తి చూపరు, కానీ అగళి మండలం ప్రశాంతతకు మారుపేరు. ఇక్కడ ఉద్యోగులు బదిలీపై వచ్చినప్పుడు బాధపడటం, తిరిగి ఇక్కడ నుంచి బదిలీ అయినప్పుడు ఇలాంటి మండలం మనకు దొరకదని, ఇక్కడి ప్రజలు మంచి ప్రజలని బాధపడటం కొసమెరుపు. అందులో భాగంగా మధూడి పంచాయితీ కార్యదర్శిగా అశోక్, హిందూపురం, సంతేబిదనూరు నుంచి ఇక్కడికి బదిలీ అయి పదవీ బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా అగళి పంచాయితీ కార్యదర్శిగా రంగనాథ్, గౌదనహల్లి పంచాయితీ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఏఓ శ్రీనివాసరావు తెలిపారు.

## డిప్యూటీ తహాశీల్దార్‌గా స్వాతి



డిప్యూటీ తహాశీల్దార్ స్వాతి

**కొత్తచెరువు, జూన్ 08, ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల డిప్యూటీ తహాశీల్దార్‌గా స్వాతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా బుక్కపట్నం మండలం పౌరసంబంధాల శాఖలో పని చేసుత్ను సిడిఎస్‌డిటి స్వాతిని పదోన్నతిపై కొత్తచెరువు డిప్యూటీ తహాశీల్దార్‌గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహాశీల్దార్ వెంకటరెడ్డి అమడగూరు మండలంకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఈమె బాధ్యతలు స్వీకరంచడంజరిగింది. ఈ సందర్భంగా నూతన డిటిగా బాధ్యతలు స్వీకరించిన స్వాతికి పలువురు విఆర్ఓలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



మృతి చెందిన వెంకటరెడ్డి

**గోరంట్ల,జూన్ 8,ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌనివారి పల్లి సమీపంలో ఐచర్ వాహనం డీ కొని దంపతులు మృత్యువాత పడ్డారు. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు మలసముద్రం గ్రామానికి చెందిన ఎస్ వెంకటరెడ్డి(65) సతీమణి ఎస్ జయమ్మ (55) సొంత పనుల నిమిత్తం గోరంట్లకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళుతుండగా గోరంట్ల నుండి కదిరి వైపు వెళ్లున్న ఐచర్ వాహనం డీ కోని అక్కడికక్కడే మృతి చెందారు. సిఐ సుబ్బరాయుడు సంఘటన స్థలాన్నీ పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా దంపతులు మృతి చెందడంలో మలసముద్రం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## IIన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికిగాను ఈనెల 11వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యుత్ వాహనాలు ఎంతో ఉపయుక్తం

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, జూన్ 08, ప్రభాతవార్త**



విద్యుత్ వాహనాన్ని నడుపుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వాతావరణంలో కాలుష్యం తగ్గి, పర్యావరణ పరిరక్షణతో పాటు తగ్గిపోతున్న ఇంధన వనరులను ఆదా చేసేందుకు విద్యుత్ వాహనాలు ఎంతో ఉపయుక్తమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో ఇంధన సాంప్రదాయేతర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల స్టాల్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ వాహనాలను కలెక్టర్ స్వయంగా నడిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సుస్థిరాభివృద్ధికి ఇంధన సామర్థ్యం చాలా కీలకమని, సాంకేతిక పురోగతి నూతన అన్వేషణలతో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచం వేగంగా వృద్ధి చెందుతున్నదన్నారు. భారతదేశంలో పట్టణ కాలుష్య కారకాలలో వాహన ఉద్గారాలు ప్రధానమని, నేషనల్ గ్రీన్ ట్రిబునల్ పేర్కొన్నదన్నారు. సౌరశక్తితో నడిచే వాహనాలకు అవసరమైన శుద్ధమైన విద్యుత్ చేసేందుకు బిహెచ్‌ఇఎల్ డిస్కం ద్వారా పబ్లిక్ చార్జింగ్ స్టేషన్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందనా ్నరు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పఠనంతో విజ్ఞానం పొందవచ్చు

- గ్రంధాలయాలు మీ భవిష్యత్తుకు మార్గదర్శకాలు
- జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమా



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో పాటు బోధకుల వద్ద జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమా తదితరులు.

**గుంతకల్లు, జూన్ 08 ప్రభాతవార్త**

వివిద పుస్తకాల పఠనంతో విజ్ఞానం పొందవచ్చన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, గ్రంధాలయాలు విద్యార్థులకు వారి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమా పేర్కొన్నారు. గురువారం గుంతకల్లు పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖ గ్రంధాలయంకు ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పౌర గ్రంధాలయశాఖ పిలుపుమేరకు వేసవి శిక్షన శిబిరాల కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయంలో 32వ రోజు కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వేసవి శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ యువత విద్యాభ్యాసంలో విద్యాలయాలు మొదటి మెట్టు కాగా వారికి భవిష్యత్తు ప్రణాళికలకు దిశ నిర్ధేశకాలుగా గ్రంధాలయాలు రెండవ మెట్టుగా దోహదకారిగా ఉంటుందన్నారు. విద్యార్థులు శిక్షణాతరగతులు ముగిసినా ప్రతి రోజు ఓ గంటపాటు గ్రంధాలయాలకు విచ్చేసూ ్త వివిద పుస్తకాల పఠనం గావించి విజ్ఞానంను పొందాలని సూచించారు. గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్న పెద్దల సూక్తిని గుర్తించి మేధస్సును పెంపొందించుకోవాలన్నారు. తదుపరి గుంతకల్లు శాఖ గ్రంధాలయాధికారి కమ్మన్న, సహాయ గ్రంధాలయాధికారిణి హేమలత, సిబ్బంది రాము ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ ఆంగ్ల భాష భోధకుడు సిరాజుద్దీన్, గణితం భోధకుడు హనుమంతరాయుడు, నృత్య శిక్షకుడు రమేష్, తెలుగు భాష భోధకుడు ఎర్రిస్వామి, చెస్, క్యారెమ్స్ ఆటల శిక్షకుడు రాజ్‌కుమార్ తదితరులతో పాటు వివిద విద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**గుడిబండ, జూన్ 8 ప్రభాతవార్త**



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

గుడిబండ మండల పరిధి లోని చిగతుర్పి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాండురంగప్ప కుమారుడి వివాహం కర్ణాటక రాష్ట్రంలోని పావగడ నియోజకవర్గంలోని కోటే గ్రామంలో నిర్వహించారు. ఈ వివాహానికి గుడిబండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందలపల్లి నాగరాజు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మలబండ మాజీ సర్పంచు శ్రీనాథ్, కొంకల్లు మాజీ సర్పంచు వెంకటేష , బూదిపల్లి జయరామప , పూజారి లింగయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధువరులను పవన్‌కుమార్, ఛాయాలను ఆశీర్వదించారు.

## కలకాలం హాయిగా జీవించండి

- బండి క్రిష్టప్ప



వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**రాయదుర్గం,జూన్ 8,ప్రభాతవార్త**

ఎడు అడుగులు,వేద ప ండితుల మంత్రోచ్చారణతో మూడు ముళ్ల బంధంతో ఒక్కటైనా మీ దంపతులు కలకాలం పిల్లాపాపలతో హాయిగా జీవించాలని రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్ణప్ప నూతన వదూవరులను ఆశీర్వదించారు. గురువారం రాయదుర్గం, ఉరవకొండ, బళ్లారి పట్టణాల్లో జరిగిన వివాహాలకు హాజరైయ్యారు.

ఈ వివాహాలకు ఉపాధ్యక్షులు మొలకన్న తోపాటు రాయదుర్గం మండలం 74 ఉడేగొళం శ్రీ మద్దాన్నేశ్వర కళ్యాణ మండపంలో ఎ.రమేష్, శ్రీలక్ష్మి, గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామంలో జరిగిన చంద్రకళచపవన్ కుమార్ వివాహాలకు హాజరైనారు. ఉరవకొండ పట్టణంలో జరిగిన పాటిల్ వారి వెంకటలక్ష్మి పాత్రికేయులు జయప్రకాష్‌రెడ్డిల ఆహ్వానం మేరకు పేళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు సౌజన్య, సతీస్‌రెడ్డిలను ఆశీర్వదించారు.

బళ్లారి పట్టణంలో జరిగిన లయశ్రీ ప్రవీన్ కుమార్ నూతన దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు

- గంటల తరబడి ట్రాఫిక్ జామ్- చోద్యం చూస్తున్న అధికారులు

**బొమ్మనహాళ్, జూన్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అరె సముద్రం రెవెన్యూ పరిధజలోగల శాతవాహన ఇస్పాత్ కర్మాగారానికి వచ్చే టిప్పర్లు, వాహనాల రద్దీ పెరగడంతో బొమ్మనహాళ్ గ్రామంలో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం జరిగి, ఇటు వాహన దారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శాతవాహన యాజమాన్యం ప్రత్యేక హైవే రోడ్డు వేయించుకోవాలని గ్రామస్తులు పలు మార్లు విజ్ఞప్తి చేసినా బేఖతారు చేయడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు, టిప్పర్లుపోటాపోటీగా రావడం, అతివేగమైన వాహనాలు రావడంతో అంతరాయం వల్ల ట్రాఫిక్ జామ్ గ్రామస్తులకు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాల వల్ల వచ్చే దుమ్ము దూళి వల్ల వాహనాలు ఒకదానికి ఒకటి కనపడక పోవడంపై రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాల, సిద్ద లింగేశ్వర పాఠశాలలకు వచ్చే పిల్లలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కున విద్యార్థులు పాఠశాలలకు చేరుతున్నట్లు విద్యార ఉథల తల్లిదండ్రులు తెలిపారు. అధికారులు, యాజమాన్యం చర్యలు తీసుకుని ప్రత్యేక రింగు రోడ్డు వేయించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాహనాలు ఆగిపోవడం, రహదారికి ఇరువైపుల గల గృహాల వారు దుమ్ము దూళితో అనారోగ్యానికి గురవుతున్నారని పలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కర్మాగారం యాజమాన్యం చర్యలు తీసుకోక పోతే ప్రజలే వాహనాలను ఆపి నిరసన వ్యక్తం చేస్తామని స్థానికులు హెచ్చరించారు.



ప్రధాన రహదారిపై ఆగిపోయిన వాహనాలు

## నూతన మున్సిపల్ ఛైర్మన్‌గా కాచర్ల లక్ష్మి



నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన కాచర్ల లక్ష్మి

**ధర్మవరం,జూన్ 8,ప్రభాతవార్త**

పట్టణంలో నూతన ఛైర్మన్‌గా ఆరోవ వార్డు కౌన్సిలర్ కాచర్ల లక్ష్మి ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది. గురువారం నిర్వహించిన నూతన ఛైర్మన్ ఎంపిక సమావేశంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆర్డీఓ తిప్పేనాయక్ పేర్కొన్నారు. ఇటివలే గతంలో ఉన్న మున్సిపల్ లింగం నిర్మల రాజీనామా చేయడంతో నూతన ఛైర్మన్ ఎంపిక ప్రక్రియ చట్టం ప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో 11వ వార్డు కౌన్సిలర్ అత్తర్ జిలాన్ భాషా, 15వ వార్డు కౌన్సిలర్ మీనాక్షియులు బలపరిచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తరుపలి ఎన్నికల అధికారి, ఆర్డిఓ తిప్పేనాయక్ కాచర్ల లక్ష్మి చేత ప్రమాణస్వీకారాన్ని చేయించారు. తదుపరి ఎన్నికల అధికారితో పాటు కమిషనర్ బండి శేషన్న, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటి అధికారులు నూతన ఛైర్మన్ కాచర్ల లక్ష్మికి అభినందన శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాషనర్ మధు సూదన్‌రెడ్డి, మేనేజర్, ఆర్.ఓ ఆనంద్, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డిఈ వన్నూరప్ప, శానాటరి ఇన్‌స్పెక్టర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

- జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేశు



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం,జూన్ 8,ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే చేరుతున్నాయని బిజెపి నాయకులు పేర్కొన్నారు. గురువారం ధర్మవరం పట్టణంలో బిజెపి ప్రభుత్వ అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపట్టి కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల అబ్ధిదారులతో సమివేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే జగన్ సర్కార్ స్టిక్కర్లు వేసు కోని గోప్పలు చెప్పుకుటుందని అన్నారు. రాష్ట్ర అధివృద్ధికి కేంద్రం అన్ని రకాలగా అదుకోంటుంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేశు, అసెంబ్లి కన్వీనర్ తాడిమర్రి గోపాల్‌రెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర సభ్యులు గుండా పుల్లయ్య, శంకర్, చంద్రశేఖర్, సోషియల్ మీడియ కన్వీనర్ జిల్లా కార్టీర్, పుట్లూరు నరసింహులు, గూడురు నారాయణ స్వామి, పూజారి మల్లికార్జున, నారాయణమ్మ, అరుణ, శోభ, స్పందన, శేఖర్, నాగేంద్ర, అదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార ఐక్యవేదిక నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జూన్ 08, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం ఐక్యవేదిక నూతన కమిటీని పుట్టపర్తిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పుట్టపర్తి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో సిఐటియు కార్యాలయం నందు స.హ.చట్టం ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు లాలేనాయక్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. సత్యసాయిజిల్లా గౌరవాధ్యక్షులుగా నామాల ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ రెడ్డి, సహాయ కార్యదర్శిగా జి.శివకుమార్ యాదవ్, కోశాధికారిగా అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులు సంపత్‌కుమార్ నాయక్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా రమణానాయక్, మహబూబ్ బాషా, గంగిరెడ్డి, సిద్దేశ్వర, పుట్టపర్తి పట్టణ కన్వీనర్‌గా ఎస్.సాయిప్రసాద్ యాదవ్, మహిళా విభాగం కన్వీనర్‌గా జి.త్రివేణి, జిల్లా కమిటీ సభ్యులుగా వెంకటేష్ యాదవ్, వి.చిన్న తదితరులను ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు లాలేనాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం కార్యకర్తలపై బెదిరింపులు గాని, దౌర్జన్యం కాని చేస్తే చట్టరిత్యా శిక్షకు అర్హులన్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల సౌకర్యార్థం గోడపత్రికల ద్వారా ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి.సి.శేఖర్, ఉమ్మడిజిల్లాల అధ్యక్షులు సామ్రాట్, కె.బి.మధు, అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల్ కొండయ్య, ఆర్‌టిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఐఆర్‌ఎడి యాప్ ఎంతో ఉపయుక్తం

- ప్రాజెక్టు మేనేజర్ భీమ్లానాయక్

**పుట్టపర్తి, జూన్ 08, ప్రభాతవార్త**





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్‌పి విష్ణు, ప్రాజెక్టు మేనేజర్ భీమ్లానాయక్

సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు ఐఆర్‌ఎడి (ఇంటిగ్రేటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డెటా బేస్) యాప్ ఎంతో ఉపయుక్తమని ఐఆర్‌ఎడి ప్రాజెక్టు మేనేజర్ భీమ్లానాయక్ తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఈ యాప్‌పై జిల్లా పోలీసు అధికారులందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ భీమ్లానాయక్ మాట్లాడుతూ, నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మందిప్రాణాలు కోల్పోతున్నారని, ఎన్‌ఐసి(నేషనల్ ఇన్‌ఫ్రామెటిక్ సెంటర్) వారు రూపొందించిన ఈ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే వారి ప్రాణాలు కాపాడటంతో పాటు ఆ వ్యక్తులు మరియు వారి వాహనాల వివరాలు ఆ రహదారుల వివరాలు, మొదలైన వాటి వివరాలను ఎలా సమగ్రంగా సేకరించాలో మొదలైన వివరాలను ఈ యాప్ ద్వారా సమగ్రంగా తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ పోలీస్ శాఖతో పాటు రోడ్డు రవాణా శాఖ, జాతీయ రహదారుల శాఖ, వైద్య శాఖ ఉమ్మడిగా పని చేస్తాయని, 2022 మార్చి 1వ తేది నుండి ఇది అందుబాటులోకి వచ్చినట్లు తెలియజేశారు. అనంతరం ఈ యాప్‌పై పోలీసుల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పితోపాటు ఎన్‌ఐసి జిల్లా నోడల్ ఆఫీసర్ రవిశంకర్, డిటిఆర్‌బి సిఐ సతీష్, జిల్లా ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను పరిష్కరించండి



సిఐటియులోకి చేరిన శ్రీసత్యసాయి వాటర్ సప్లై వర్కర్లు

**పుట్టపర్తిటౌన్, జూన్ 08, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు కార్యాలయం నందు సత్యసాయి వాటర్ సప్లై వర్కర్ల జనరల్ బాడీ సమావేశం మధుసూధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా 60 మంది వాటర్ సప్లై వర్కర్లు సిఐటియులో చేరారు. ఇప్పటివరకు ఏ సంఘం తమ సమస్యలు పరిష్కరించలేదని, సిఐటియుతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో ఇందులో చేరినట్లు తెలియజేశారు. ఓబులు మాట్లాడుతూ 12 నెలలుగా ఇవ్వాల్సిన పిఎఫ్ ఇవ్వలేదని, రెండు నెలల వేతనాలు బకాయిలుగా ఉన్నాయని, కనీస వేతనాలు ఇవా ్వలని శుక్రవారం అనంతపురంలో జరిగే సమావేశంలో కలెక్టర్ దృష్టికి సమస్యలు తేవడమేకాక పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తామన్నారు. ఇ.ఎస్.వెంకటేస్ మాట్లాడుతూ, సత్యసాయి వాటర్ సప్లై వర్కర్లతో పాటు శ్రీరామ్ రెడ్డి వాటర్ సప్లై వర్కర్లకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. సమానపనికి సమాన వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలని, పెండింగ్ లేకుండా ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలని, హెచ్ఎన్ఎస్ఎస్, వెంగళమ్మ చెరువు పంపు హౌస్‌లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ సప్లై వర్కర్ల యూనియన్ నాయకులు చందు, శివారెడ్డి, ప్రభు, హరీష్, సాయి, రాజేష్, నాగేష్, శ్రీనివాసులు తదితరులుఎ పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ ఆర్‌బికె ఆకస్మిక తనిఖీ

**అగళి, జూన్ 8 ప్రభావార్త**



వేరుశనగను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

అగళి మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, అగళి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. రామనపల్లితోపాటు అగళి ఆర్‌బికె కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనక్కాయలను పరిశీలించిన అనంతరం విద్య, హౌసింగ్, వ్యవసాయ శాఖ, ఉపాధిహామీ పథకం, ఆర్‌డబ్ల్యూఎస్ పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ అధికారి అగళి మడలానికి ఎన్ని ఇళ్లు మంజూరు అయ్యాయని ప్రభాతవార్త ప్రశ్నించగా 236 మంజూరు అయ్యాయని, వాటి పొజిషన్ సర్టిఫికెట్లు కూడా సిద్దంగా ఉన్నాయని, నిర్మాణాలను సత్వరమే ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ఏఓ శేఖర్‌నాయక్ మాట్లాడుతూ.. మినికిట్స్ కందులు, వేరుశనగను పంపిణీ చేస్తామని అయితే సాగు చేసేవారి పొలాలను జియో ట్యాగింగ్ చేస్తామని ఏఓ తెలిపారు. ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అన్ని శాఖలను సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా ఆర్‌జిపల్లి ఆర్‌బికె కేంద్రంలో రాగిపంట సాగుపై వ్యవసాయ అధికారి సమావేశం నిర్వహించారు. ఆర్‌బికె ఇన్‌ఛార్జ్ శ్యాపియా పాల్గొన్నారు.

